


TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 137 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 23 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# 'ధరణి'పై ప్రభుత్వం కీలక నిర్ణయం


## పోర్టల్ నిర్వహణ ఎన్ఐసీకి అప్పగింత

- ధరణి పోర్టల్ నిర్వహణను కేంద్ర సంస్థ ఎన్ఐసీకి అప్పగించిన తెలంగాణ
- మూడేళ్ల పాటు ధరణి పోర్టల్ నిర్వహణకు కుదిరిన ఒప్పందం
- పనితీరు బాగుంటే మరో రెండేళ్లు పొడిగిస్తామని వెల్లడి




**శాసనసభ / హైదరాబాద్ :** ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు టెరాసిస్ ప్రైవేటు సంస్థ నిర్వహిస్తున్న ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ – NICకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. మూడేళ్ల పాటు నిర్వహణకు ఎన్ఐసీతో ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.ఎన్ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ తెలిపింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. అయితే ధరణి పోర్టల్కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించేందుకు నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని కూడా రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ధరణి స్థానంలో భూమాత : మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. ధరణి పోర్టల్ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టల్లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం.

## మీ ఇంట్లో కరెంట్ సమస్యలా అంబులెన్స్ సేవలు మీకోసమే




**శాసనసభ / హైదరాబాద్ :** మనుషులకు ఏదైనా యాక్సిడెంట్ జరిగితే ఎమెర్జెన్సీ సేవల కోసం అత్యవసర వాహనాలు (అంబులెన్స్లు) వస్తాయన్న విషయం అందరకూ తెలిసిందే. పశువులకు కూడా ఈ తరహా సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇక నుంచి పవర్ కట్ అయినా అంబులెన్స్లు వస్తాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కాంగ్రెస్ సర్కార్ అంబులెన్స్ తరహాలో స్పెషల్ వెహికల్స్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మిగతా »»2లో

## స్పీకర్ ఛాంబర్, మండలి భవనం మరమ్మతులపై మంత్రుల సమీక్ష..


2

**శాసనసభ / హైదరాబాద్ :** స్పీకర్ ఛాంబర్, మండలి భవనం మరమ్మతులపై మంత్రులు సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్‌లు రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్, రహదారులు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.ఇప్పటివరకు జరిగిన పనులపై స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు రివ్యూ చేశారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. బడ్జెట్ సమావేశాల నాటికి మర్మతులు పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు.

## రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం వల్లే ఈ సమస్య వచ్చింది


2

**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు.

## బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో మోడీ - పుతిన్ చర్చలు


2

**ఢిల్లీ/శాసనసభ :** ప్రధాని మోడీ రష్యాలో పర్యటిస్తున్నారు.బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు రష్యాలోని కజాన్ చేరుకున్నారు.బ్రిక్స్ సమావేశంలో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అద్భుతమైన సమావేశం జరిగిందని మోడీ పేర్కొన్నారు. భారతదేశం–రష్యా మధ్య బంధం మరింత లోతుగా బలపడుతుందని తెలిపారు.

## అంబేద్కర్‌కు అడ్డుగోడ!



- ట్యాంక్‌బండ్ విగ్రహం చుట్టూ ఏడడుగుల గోడ
- ఏండ్లుగా ఇక్కడే నిరసన తెలుపుతున్న పీడిత వర్గాలు
- ఆందోళల్ని అడ్డుకునేందుకే రేవంత్ సర్కార్ యత్నం
- దళిత సంఘాల ఆగ్రహం..
- అర్ధరాత్రి గోడ కూల్చివేత

మిగతా »»2లో

## కాంగ్రెస్ లో ఉండలేను: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

- జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డి దారుణ హత్య
- కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత కార్యకర్తలకే భరోసా లేదన్న జీవన్ రెడ్డి
- నీ పార్టీకో దండం అంటూ అడ్లూరి లక్ష్మణ్ పై ఆగ్రహం




**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ హత్యను నిరసిస్తూ జీవన్ రెడ్డి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సొంత ప్రభుత్వంపైనే ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలకే భరోసా లేదని ఆయన అన్నారు. తాను ఎవరికీ భరోసా ఇచ్చే స్థితిలో లేనని చెప్పారు. "నీకో దండం... నీ పార్టీకో దండం" అంటూ విప్ అడ్లూరి లక్ష్మణ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జీవన్ రెడ్డికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్ చేయగా... తాను కాంగ్రెస్ పార్టీలో ఉండలేనని, పార్టీ కోసం తన నాలుగు దశాబ్దాల కష్టానికి మంచి బహుమతి ఇచ్చారంటూ ఫోన్ కట్ చేశారు.

## సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలపై స్పందించిన టీపీసీసీ చీఫ్

- అనుచరుడు హత్యకు గురికావడంతో ఆవేదనతో మాట్లాడారన్న మహేశ్ కుమార్ గౌడ్
- జీవన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడినట్లు టీపీసీసీ చీఫ్ వెల్లడి
- హంతకుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని వెల్లడి



**శాసనసభ/హైదరాబాద్ :** తన అనుచరుడు హత్యకు గురికావడంతో పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి లోనై పార్టీ గురించి అలా మాట్లాడారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి సొంత పార్టీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇక పార్టీలో ఉండలేనని వ్యాఖ్యానించారు. మీడియాతో మాట్లాడుతుండగా మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్ చేయగా...ఆ కాల్ ను జీవన్ రెడ్డి మధ్యలోనే కట్ చేశారు.జీవన్ రెడ్డి అసంతృప్తిపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.ఆయన బాధలో ఉండి ఆవేదన వ్యక్తం చేశారన్నారు. జీవన్ రెడ్డితో తాను ఫోన్లో మాట్లాడానని, ఆ తర్వాత పోలీసులతోనూ మాట్లాడానన్నారు. హత్యకు సంబంధించి సమాచారం తీసుకున్నట్లు తెలిపారు. హంతకుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని, విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగించామన్నారు.


## దేశంలోని అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపు... సికింద్రాబాద్ స్కూల్లో తనిఖీలు


2

- సోమవారం అర్ధరాత్రి మెయిల్ రూపంలో బెదిరింపు
- దేశవ్యాప్తంగా అన్ని స్కూళ్ళలో క్షుణ్ణంగా తనిఖీలు
- సికింద్రాబాద్‌లోని జవహర్ నగర్ సీఆర్పీఎఫ్ స్కూల్లో పోలీసుల తనిఖీలు

## ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు: హోంమంత్రి అనిత

- బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని బలి
- కూటమి ప్రభుత్వ పెద్దలను లక్ష్యంగా చేసుకున్న వైసీపీ నేతలు
- బద్వేలులో ఇంటర్ విద్యార్థిని కుటుంబీకులకు జగన్ పరామర్శ
- వైసీపీ విమర్శలకు నేడు ఘాటుగా బదులిచ్చిన హోంమంత్రి అనిత

2


( మొదటి పేజీ తరువాయి )

### దేశంలోని అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపు...

## సికింద్రాబాద్ స్కూల్లో తనిఖీలు



ఢిల్లీ, హైదరాబాద్ సహా దేశంలోని అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు సోమవారం అర్ధరాత్రి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో బాంబ్ స్క్వాడ్ లతో తనిఖీలు చేపట్టారు. సికింద్రాబాద్‌లోని జవహర్ నగర్ పరిధిలోని సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద కూడా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న సీఆర్పీఎఫ్ స్కూళ్లకు మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి.బెదిరింపు మెయిల్ వచ్చిన విషయం తెలియగానే జవహర్ నగర్ సీఆర్పీఎఫ్ స్కూల్ వద్దకు చేరుకున్న పోలీసులు విద్యార్థులను, అక్కడున్న వారిని బయటకు పంపించారు. ఘటనాస్థలికి చేరుకున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు, కుషాయిగూడ ఏసీపీ మహేశ్ పరిస్థితిని పరిశీలించారు. అయితే ఈ బెదిరింపు మెయిల్ వట్టిదే అని తేలింది.ఆదివారం నాడు దేశరాజధానిలోని రోహిణిలో సీఆర్పీఎఫ్ స్కూల్ వద్ద పేలుడు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన మరుసటిరోజే దేశవ్యాప్తంగా అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో పోలీసులు, యాజమాన్యం అప్రమత్తమైంది.

## స్పీకర్ ఛాంబర్, మండలి భవనం మరమ్మతులపై మంత్రుల సమీక్ష..




దాదాపు గంటన్నరపాటు ఈ సమావేశం కొనసాగింది. అనంతరం.. అసెంబ్లీ లో పాత భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రూ. 49 కోట్ల అంచనాతో అఘాఖాన్ ట్రస్ట్ అసెంబ్లీని రెనోవేట్ చేస్తుందన్నారు. 3 నెలల్లో పూర్తి చేయాలని సీఎంకు చెప్పమని చెప్పారు.. నిజాం తరహాలో ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నారు.. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడు అసెంబ్లీ నుండి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వెహికిల్‌లో సీఎం మంత్రులు వెళ్లాల్సి వస్తుంది.. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు.అనంతరం.. కేటీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైర్ అయ్యారు. విద్యుత్ ఛార్జీల అంశంపై ERC దగ్గరకు వెళ్ళటం పెద్ద జోక్ అని దుయ్యబట్టారు.. కేటీఆర్ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా.. అసెంబ్లీలో ఓడించిన బుద్ధి రాలేదన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ పేద వాళ్ళకు తమ ప్రభుత్వం ఇస్తుందన్నారు. కేంద్రమంత్రులు సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిధులు తెచ్చారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు.

## ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు: హోంమంత్రి అనిత



అత్తాకోడళ్లపై అత్యాచారం, బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని హత్యకు గురికావడం వంటి అంశాల్లో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శిస్తుండడం తెలిసిందే. సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను, మంత్రి నారా లోకేశ్ ను, హోంమంత్రి అనితను వైసీపీ నేతలు లక్ష్యంగా చేసుకుని వాగ్బాణాలు విసురుతున్నారు. అంతేకాదు, వైసీపీ అధినేత జగన్ రేపు బద్వేలు వెళ్లి ఇంటర్ విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. దీనిపై ఏపీ హోంమంత్రి అనిత స్పందించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో అనిత మీడియా సమావేశం నిర్వహించారు.నేరస్థులు, నేర చరిత్ర కలిగినవారు అధికార ముసుగులో వ్యవస్థల్ని దుర్వినియోగం చేసిన వారు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు తన విజన్ తో పోలీస్ వ్యవస్థతో సహా వ్యవస్థలన్నిటినీ పునరుద్ధరిస్తుంటే... బాబాయిని చంపించిన వారు, గత ఐదేళ్లలో మహిళలపై జరిగిన వేల నేరాలపై స్పందించని పులివెందుల ఎమ్మెల్యే గారు ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారని వ్యంగ్యం ప్రదర్శించారు."2014-2019 మధ్య కాలంలో చంద్రబాబు శాంతిభద్రతలు, రక్షణ కోసం టెక్నాలజీని ఉపయోగించేలా పోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. 2014-2019 మధ్య CCTNS లో డేటా అప్ లోడ్ చేయడంలో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది.జన సమూహం ఎక్కువగా ఉండే చోట ఫింగర్ ప్రింట్స్ సిస్టం కిట్ తో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులని గుర్తించటం సులువయ్యేది. జగన్ వచ్చాక ఫింగర్ ప్రింట్స్ సిస్టం నిర్వహణ కోసం ఐదేళ్ల కాలానికి రూ.10 కోట్లు ఖర్చు పెట్టకుండా ఆ వ్యవస్థని మూలన పెట్టేశారు. అలాంటి వ్యక్తి ఈ రోజు శాంతి భద్రతల గురించి మాట్లాడటం సిగ్గు చేటు.జగన్ రెడ్డి హయాంలో నడిరోడ్డు మీద హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగేవి. జగన్ రెడ్డి ఇంటికి కూత వేటు దూరంలో గంజాయి బ్యాచ్ అత్యాచారం చేస్తే ఒక్క మాట మాట్లాడలేదు. జగన్ రెడ్డి పాలనలో NCRB నివేదిక ప్రకారం మహిళలు, చిన్నారుల మీద 2,04,418 నేరాలు నమోదయ్యాయి. ఐదేళ్లపాటు జరిగిన నేరాలలో ఒక్క సంఘటనపై మాట్లాడని వ్యక్తి ఇప్పుడు శవ రాజకీయం కోసం ప్రాకులాడడానికి సిగ్గు పడాలన్నారు. 21 రోజుల్లో శిక్ష అంటూ చట్టబద్ధత లేని దిశా చట్టంతో హడావిడి చేసి 2018 లో టీడీపీ ప్రభుత్వం పెట్టిన 'ఫోర్త్ లయన్' యాప్ పేరు మర్చి దిశా యాప్ అని చెప్పి మగవాళ్లతో కూడా డౌన్ లోడ్ చేయించారు. దిశా యాప్ లేకపోవటం వల్లనే నేరాలు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. మరి మీ హయాంలో దిశా యాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయి? గత ఐదేళ్లుగా పోలీసులని నేరాల అదుపు చేయడం కోసం కాకుండా తెలుగుదేశం, జనసేన నాయకులని వేధించడం కోసం ఉపయోగించారు. జగన్ రెడ్డీ... మీ హయాంలో మీ నియోజకవర్గంలో నాగమ్మ, రమ్య, అనూష, శ్రీ లక్ష్మి ఇంత మందిపై అఘాయిత్యాలు జరిగినప్పుడు ఎందుకు పరామర్శించలేదు? ఇప్పుడు శవ రాజకీయం చేయడం కోసం కూటమి ప్రభుత్వంపై బురద జల్లడానికి పరామర్శలకు వెళుతున్నారా? రమ్య హత్య జరిగినప్పుడు పరామర్శకు వెలుతుంటే లోకేశ్ ను, నన్నూ అడ్డుకుని ఇబ్బందులు పెట్టారు. బెంగళూరులో రెస్ట్ తీసుకుంటూ అప్పుడప్పుడు రాష్ట్రానికి విజిటింగ్ కు వచ్చే జగన్... చంద్రబాబు గురించి, లోకేశ్ గురించి, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు!" అంటూ అనిత ధ్వజమెత్తారు.

### మీ ఇంట్లో కరెంట్ సమస్యలా - ఐతే ఈ అంబులెన్స్ సేవలు మీకోసమే




గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్కడైనా ఏదైనా కారణంతో విద్యుత్ సరఫరా నిలిచిపోతే, ఎమెర్జెన్సీ విద్యుత్ సేవల పునరుద్ధరణకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) ఆధ్వర్యంలో ద్వారా 'విద్యుత్ అంబులెన్సు'లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడించారు. నెక్లెస్‌రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ వెహికల్స్‌ను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ ప్రత్యేక వాహనాలు ప్రారంభించామని తెలిపారు.విద్యుత్ అంబులెన్సులలో ఉండే సాధారణ పరికరాలు : విద్యుత్ ప్రమాదం జరిగినా లేదా సరఫరా నిలిచిపోయినా వినియోగదారులు టోల్‌ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది ఈ వాహనాల్లో వస్తారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 57 సబ్ డివిజన్‌లు ఉండగా ప్రతి డివిజన్‌కు ఒక స్పెషల్ వెహికల్‌ను కేటాయించామన్నారు. అంబులెన్సులో ఒక అసిస్టెంట్ ఇంజినీరు, ముగ్గురు లైన్‌మెన్లు అవసరమైన మరమ్మతు పరికరాలతో 24 గంటలూ రెడీగా ఉంటారని వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా ఈ వాహనంలో తీసుకెళ్లగలరని డిప్యూటీ సీఎం భట్టి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ కార్యదర్శి, ట్రాన్స్‌కో సీఎండీ సందీప్ కుమార్ సుల్తానియా, డిస్కంల సీఎండీలు ముషారఫ్ అలీ, వరుణ్‌రెడ్డి సహా ఇతర సభ్యులు పాల్గొన్నారు.
విద్యుత్ అంబులెన్సులు ఎలా పని చేస్తాయి?
కంప్లైంట్ రిజిస్ట్రేషన్:
వినియోగదారులు విద్యుత్ సమస్య గురించి ఫిర్యాదు చేస్తారు.అంబులెన్స్‌ను పంపడం:ఫిర్యాదును స్వీకరించిన తర్వాత, అత్యంత సమీపంలో ఉన్న విద్యుత్ అంబులెన్స్‌ను సంఘటన స్థలానికి పంపిస్తారు. సమస్యను గుర్తించడం:అంబులెన్స్‌లోని సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని, సమస్యను గుర్తించి, పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు. సమస్య పరిష్కారం:గుర్తించబడిన సమస్యను తొందరగా పరిష్కరించడానికి అవసరమైన మరమ్మతులు చేస్తారు. విద్యుత్ అంబులెన్సులు విద్యుత్ సరఫరాను నిరంతరం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడానికి సహాయపడతాయి.

## బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో మోడీ-పుతిన్ చర్చలు



విభిన్న రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యానికి మరింత శక్తిని ఇస్తుందన్నారు. అనంతరం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇతర దేశాధినేతలతో కూడా ప్రధాని సమావేశం కానున్నట్లు సమాచారం.రష్యాలో లభించిన సాదర స్వాగతంపై మోడీ సంతోషం వ్యక్తంచేశారు. "బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం కోసం అందమైన కజాన్ నగరాన్ని సందర్శించినందుకు సంతోషిస్తున్నాను. రష్యాతో భారతదేశానికి చారిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో కొత్త భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ఆ సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి" అని ప్రధాని నరేంద్ర మోడీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇతర నేతలు పాల్గొంటారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో బ్రిక్స్ కూటమి ఏర్పాటైంది. ఇప్పుడు దాన్ని విస్తరించి ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలకు సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరణ తర్వాత ఇదే తొలి శిఖరాగ్ర సదస్సు. ప్రధాని మోడీ రష్యా పర్యటన చేపట్టడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి.

# అంబేద్కర్‌కు అడ్డుగోడ!



నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్న చందంగా ఉంది రేవంత్ సర్కార్ తీరు. ఓవైపు నిరుపేదల గూడు కూలుస్తూ.. వారి బతుకులను రోడ్డుపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కోట్ల మంది భారతీయుల ఆరాధ్యుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంతో చెలగాటమాడేందుకు ప్రయత్నిస్తున్నది. ట్యాంక్‌బండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం ఎన్నో దశాబ్దాలుగా ఆయన అభిమానులకు కష్టసుఖాలు చెప్పుకొనేందుకు ఆదరువుగా నిలుస్తున్నది.ఆయన జయంతి, వర్ధంతి సం దర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించే ప్రజలు ప్రభుత్వంపై తమ నిరసనను తెలియజేయడానికి ఆయన విగ్రహాన్నే వేదికగా చేసుకుంటున్నారు.ఈ విగ్రహానికి పలుమార్లు క్షీరాభిషేకం చేశారు. అటువంటి విగ్రహం చుట్టూ ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం ఏడడుగుల గోడ నిర్మించింది. ఆ విగ్రహం వద్దకు చేరి నిరసన తెలిపేందుకు అవకాశం లేకుండా గోడతో చక్రబంధం వేస్తున్నది. ఈ పోకడలపై ప్రజా సంఘా లు మండిపడుతున్నాయి.'అంబేద్కర్‌ను గోడతో బంధించగలరా?' అంటూ రేవంత్‌ను ప్రశ్నిస్తున్న పోస్టులు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నారు. ఎస్సీలను వర్గీకరించకుండా ద్రోహం చేస్తున్న రేవంత్ ఇప్పుడు తమ ఆరాధ్యుడిని కూడా కనిపించకుండా, అక్కడికి వెళ్లి నిరసన తెలపకుండా చేయడం అవివేకమని విమర్శిస్తున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజలకు దూరం చేసేలా గోడ నిర్మించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకుడు క్రిషాంక్ విమర్శించారు. కాగా అర్ధరాత్రి ఈ గోడను దళిత సంఘాలు కూల్చాయి.

## పిడుగుపాటు బాధిత కుటుంబాలకు పరిహారం

- 16 కుటుంబాలకు రూ.96 లక్షలు విడుదల చేసిన ప్రభుత్వం
- విడుదల చేసిన విపత్తుల నిర్వహణ శాఖ
- 2022 నుంచి 16 మంది ఎక్స్‌గ్రేషియా పెండింగ్
- ఒక్కొక్కరికి 6 లక్షల చొప్పున మంజూరు



**శాసనసభ /హైదరాబాద్ :** రాష్ట్రంలో గత రెండేళ్లలో పిడుగుపాటుకు గురై దుర్మరణం చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా విడుదల చేసింది. 2022 నుంచి పిడుగుపాటుకు గురై మృతి చెందిన 16 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.6 లక్షల చొప్పున రూ.96 లక్షలను మంజూరు చేసింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. పిడుగుపాటు మృతుల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి ఐదుగురు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందినవారు ముగ్గురు, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మెదక్, నల్లగొండ జిల్లాలకు చెందినవారు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. వీరి కుటుంబాలకు రెండేళ్లుగా ప్రభుత్వం నుంచి పరిహారం అందడం లేదు.వీరి వివరాలు విపత్తుల నిర్వహణ శాఖకు అందినా సకాలంలో పరిహారం ఇవ్వలేదు. ఈ పరిస్థితిని గుర్తించిన విపత్తుల నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్.హరీశ్.. జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలను విడుదల చేశారు. వాస్తవానికి పిడుగుపాటు మృతులకు చెలిస్తున్న రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియాలో కేంద్ర ప్రభుత్వమే జాతీయ విపత్తు కింద రూ.4 లక్షలు చెల్లిస్తోంది. 2018 వరకు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు మాత్రమే చెల్లించేవారు. అయితే.. కేంద్రం ఇస్తున్న ఈ మొత్తం సరిపోవడం లేదంటూ రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అదనంగా మరో రూ.2 లక్షలు కలిపి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం రూ.6 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు పేర్కొంటూ జీవో నంబర్ 1ని తీసుకొచ్చింది.

## కాంగ్రెస్ పార్టీది నీచమైన కల్చర్:

### తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగిన ఈటల రాజేందర్




**శాసనసభ / హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీది చాలా నీచమైన కల్చర్ అని, పార్టీలో ముఖ్యమంత్రులను మార్చాలని భావించినప్పుడు కూడా మతకల్లోలాలు సృష్టించిన పార్టీ అని ఆరోపించారు. 1978లో చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాద్ మంటల్లో మాడిపోయి...ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నా రు. చెన్నారెడ్డిని గద్దె దింపాలని ఈ మతకల్లోలాలు సృష్టించారన్నారు. 1982, 1983లోనూ ఇలాంటి ఘర్షణలకు కాంగ్రెస్ కారణమైందన్నారు.

**ర్యాలీలోకి దుండగులు ప్రవేశించారు**

ఇటీవల సికింద్రాబాద్‌లో తాము ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించామని, బీజేపీ కార్యకర్తల ముసుగులో కొందరు దుండగులు తమ ర్యాలీలో చేరి రాళ్లు, చెప్పులు విసిరారని మండిపడ్డారు. పారిపోతున్న వారిని పట్టుకొని మరీ పోలీసులు చితకబాదినట్లు వెల్లడించారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుందన్నారు. తమ పార్టీలో ప్రతీకారం అనేది ఉండదన్నారు.కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదమని, కానీ మతోన్మాదులను ప్రోత్సహిస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో ఎన్నో సందర్భాలలో బాంబులు పేలాయని ఆరోపించారు. ఈ పేలుళ్లలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందన్నారు.

## 'హాన్'ను ఎలా పునరుద్ధరించారు?



**శాసనసభ / హైదరాబాద్ :** మూసీ పునరుద్ధరణపై అధ్యయనానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో దక్షిణ కొరియాలోని సియోల్ వెళ్లిన అధికారుల బృందం రెండో రోజైన మంగళవారం అక్కడ విస్తృతంగా పర్యటించింది. తొలుత హాన్ నదిని సందర్శించి నది పునరుద్ధరణ పనులను పరిశీలించింది. ఒక ప్పుడు మురికి కాలువలా ఉన్న నదికి జీవం పోసిన విధానాన్ని మంత్రులు పొంగులేటి, పొన్నం అక్కడి అధికారులను అడిగి తెలుసుకు న్నారు.సియోల్‌లో నీటి సరఫరా, పర్యావరణ, ఆర్థిక వ్యవస్థకు ఈ నది ఎలా కీలకంగా మారిందో అక్కడి అధికారులు వారికి వివరించారు. అనంతరం మంత్రుల బృందం దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత వస్త్ర తయారీ సంస్థ యంగ్‌వన్ కార్పొరేషన్ చైర్మన్, సీఈవో 'కీ హాక్ సంగ్'తో సమావేశమైంది. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో వస్త్ర తయారీ పరిశ్ర మలు ఏర్పాటు చేసేందుకు ఇటీవల ముందు కొచ్చిన ఆయన.. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రులకు హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ఏర్పాటైన ఫ్యాషన్ టెక్నాలజీ యూనివర్సిటీ, స్కిల్స్ యూనివర్సిటీ గురించి పొంగులేటి, పొన్నం ఆయనకు వివరించారు. ఆ తర్వాత సియోల్ లోని సియోనామ్ వాటర్ రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను అధికారుల బృందం సందర్శించింది. నీటి శుద్ధీక రణ ఎలా జరుగుతోందో పరిశీలించింది.సియోల్‌లోపాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వ్యర్థ జలాలను ఈ కేంద్రాలు శుభ్రపరుస్తాయి. రోజుకు 16.3 లక్షల లీటర్ల మురుగునీటితోపాటు 4 వేల కిలోలీటర్ల వ్యర్థాలను శుద్ధి చేస్తాయి. ఈ సామర్థ్య ం ప్రపంచంలోనే 9వ అతిపెద్ద ప్లాంటుగా గుర్తింపు పొందింది. ఇదే కేంద్రంలో హాన్ నది నీటి స్వచ్ఛతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు.

**ప్రతిపక్షాలు సహకరించాలి**

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అమలయ్యేందుకు ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సియోల్ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగం చేయాలని తమ ప్రభు త్వం భావిస్తోందన్నారు.నిర్వాసితులకు ఎలాంటి కష్టం రానివ్వబోమని.. పునరావాసంతోపాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పొన్నం హామీ ఇచ్చారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి తలపెట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుతో హైదరాబాద్ మరో సియోల్ నగరంగా రూపాంతరం చెందుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

## రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం వల్లే ఈ సమస్య వచ్చింది : కేటీఆర్



తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు.రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం,పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు.ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

# సాయంత్రం పూట వీటిని తింటే హార్ట్ ఎటాక్ రాదు..!



ఈరోజుల్లో చాలామంది,అనేక రకాల అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నారు ముఖ్యంగా, హృదయ సంబంధిత సమస్యలతో, చాలామంది సఫర్ అవుతున్నారు. హృదయ సమస్యలు ఏమి లేకుండా, ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

సాయంత్రం పూట, వీటిని తీసుకుంటే హార్ట్ ఎటాక్ రాదు. చెడు కొలెస్ట్రాల్ కూడా కరిగిపోతుందని ఆరోగ్య నిపుణులు చెప్పడం జరిగింది.. ఆరోగ్య నిపుణులు చెప్పిన అద్భుతమైన విషయాలను ఇప్పుడు మనం చూద్దాం.

ఈరోజుల్లో చాలామంది, ఆహారం తీసుకునే విధానంలో తప్పులు చేస్తున్నారు. జంక్ ఫుడ్ వంటి వాటిని ఎక్కువగా తింటున్నారు. అలానే, వ్యాయామం చేయడం కూడా చాలామంది మానేశారు. చాలామంది, ఈరోజుల్లో అన్నం తినడం కూడా మానేశారు. పైగా ఫ్యాట్ ఉండే వాటిని తినట్లేదు. కేవలం ప్రోటీన్ మాత్రమే తీసుకుంటున్నారు. ప్రోటీన్ ఎక్కువగా మనకి మాంసాహారం ద్వారా దొరుకుతుంది. అలానే గుడ్లు కూడా ప్రోటీన్ ఉంటుందని, చాలామంది తింటూ ఉంటారు. శాకాహారులు ఏం చెయ్యాలి..? వాళ్లకి కూడా ఎక్కువ ప్రోటీన్ ఉండే ఆహార పదార్థాలు ఉన్నాయి.

వేరుశనగ లో ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. అన్నిటికంటే కూడా, వేరుశనగలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. సోయాలో కూడా ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. రాజ్మాలో కూడా, ప్రోటీన్ ఎక్కువ ఉంటుంది. ఈ మూడిట్లో కూడా ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి, శాఖాహారులు ప్రోటీన్ ఎక్కువ వుండే, ఆహార పదార్థాలను తీసుకోవాలంటే, ఈ మూడు తీసుకోవచ్చు. అన్నం తీసుకోకుండా అన్నానికి బదులుగా, క్యాలరీలు అంతే సమానంగా ఉండే వాటిని మనం తీసుకుని ఆరోగ్యంగా ఉండొచ్చు.

ఇలా అన్నం మానేసి, కొలెస్ట్రాల్ని తగ్గించుకుని మనం శక్తి పొందవచ్చు. అయితే కావాల్సిన శక్తి అన్నం కాకుండా అన్నానికి బదులుగా ప్రోటీన్ ద్వారా పొంది, ఆరోగ్యంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు సూచించారు. కాబట్టి, కొలెస్ట్రాల్ పెరిగి పోతోందన్నా, లేదంటే హార్ట్ ఎటాక్ రాకుండా ఉండాలన్నా వీటిని ఎక్కువగా తీసుకోవడం మంచిది. అన్నం మానేసి, క్యాలరీలు పొందాలని ఎనర్జీని పొందాలని అనుకునే వాళ్ళు వీటిని తీసుకోవచ్చు.

## ఉపాధి కల్పన సవాలే కానీ.. నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు




శాసనసభ / న్యూఢిల్లీ : ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు.దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. "చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది" అని ఆర్థిక మంత్రి అన్నారు.యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ప్లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

## మాజీ మంత్రి గంగులకు మాతృ వియోగం అనారోగ్యంతో తల్లి నర్సమ్మ కన్నుమూత



శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి : కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల నర్సమ్మ (85) అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె.. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని గంగుల నివాసంలో మంగళవారం ఉదయం కన్నుమూశారు. నర్సమ్మ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. వారి ఆత్మ కు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబసభ్యులకు కేసీఆర్ తన ప్ర గాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, జ గదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథో డ్, జోగు రామన్న, ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్‌రావు, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్‌కుమార్, సంతోష్‌కుమార్ తదితరులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె భౌతికకాయానికి మాజీ మం త్రి కొప్పుల ఈశ్వర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణులు నివాళులర్పించారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## ఈ పొడిని రోజుకు 3 సార్లు తాగితే కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి.. మళ్లీ రానే రావు.. అదెలా తయారు చేయాలో చూడండి..



నేడు మన దేశంలో అధిక శాతం మందిని ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యాధుల్లో కిడ్నీ స్టోన్లు కూడా ఒకటి. ఇవి చాలా మందిలో ఏర్పడుతున్నాయి.చిన్నా పెద్దా తేడా లేకుండా కిడ్నీ స్టోన్లు అందరిలోనూ వస్తున్నాయి. ఇందుకు కారణాలు కూడా అనేకం ఉంటున్నాయి. అయితే ఎలా వచ్చినా కిడ్నీ స్టోన్లు ఒకసారి ఏర్పడితే కనుక జాగ్రత్త వహించాల్సిందే. ఎందుకంటే ఏదైనా పద్ధతిలో వాటిని కరిగించుకున్నా అవి తిరిగి మళ్లీ వస్తాయి. కనుక వాటి విషయంలో జాగ్రత్త పడాల్సిందే. అయితే కింద చెప్పిన ఓ పవర్‌ఫుల్ టిప్‌ను పాటిస్తే దాంతో కిడ్నీ స్టోన్లు ఇక రమ్మన్నా రావు. అంత ఎఫెక్టివ్‌గా ఈ చిట్కా పనిచేస్తుంది. మరదేమిటో ఇప్పుడు తెలుసుకుందామా.వేసవి సీజన్ వచ్చేసింది. మనకు ఎక్కడ చూసినా పుచ్చకాయలు కనిపిస్తున్నాయి. వేడి వేడి వాతావరణంలో చల్లని పుచ్చకాయలను తింటూ జనాలు ఆస్వాదిస్తున్నారు. అయితే పుచ్చకాయలను తిన్నాక ఎవరైనా వాటిల్లో ఉండే గింజలను పారేస్తారు. కానీ అలా చేయరాదు. ఎందుకంటే కిడ్నీ స్టోన్లను కరిగించే శక్తి పుచ్చకాయ గింజలకు ఉంది మరి. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.పుచ్చకాయ గింజలను సేకరించి వాటిని ఎండబెట్టి పొడి చేసుకోవాలి. ఈ పొడిని నీటిలో కలుపుకుని రోజుకి మూడుసార్లు చొప్పున కొన్నిరోజుల పాటు తాగితే మంచి ఫలితాన్ని పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. దీని వల్ల కిడ్నీ స్టోన్లు త్వరగా కరిగిపోతాయట. అంతేకాదు, ఇకపై ఆ స్టోన్లు మళ్లీ వచ్చే అవకాశం ఉండదని కూడా ఆయుర్వేదం చెబుతోంది. అలాగే పుచ్చకాయ లోపల అడుగున ఉండే తెల్లని పదార్థాన్ని శరీరంలో ఫంగస్ ఉన్న ప్రాంతంలో అప్లయ్ చేస్తే క్రమేపీ దాని బారినుంచి కూడా బయటపడవచ్చు. కనుక ఈ సారి పుచ్చకాయను తిన్నప్పుడు దాంట్లో ఉండే గింజలు, పుచ్చకాయలో ఉండే తెల్లని పదార్థాన్ని పారేయకండి. వాటితో పైన చెప్పిన విధంగా ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు.

## ప్రియాంకా గాంధీ కంటే.. నేనే సీనియర్ - నవ్యా హరిదాస్



తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లో అడుగుపెట్టిన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంకా గాంధీ కి వయనాడ్‌లో ముక్కోణపు పోటీ ఎదుర్కొంటున్నారు. దశాబ్దకాలంగా ప్రజాప్రతినిధిగా ఉన్న భాజపా అభ్యర్థి నవ్యా హరిదాస్ ప్రియాంకకు గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో పీటీఐ వార్త సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చిన నవ్య.. ప్రజాప్రతినిధిగా ప్రియాంక కంటే తనకే ఎక్కువ రాజకీయ జీవితం ఉందని, ఈ ఎన్నికల్లో తనదే విజయమని ధీమా వ్యక్తం చేశారు."నెహ్రూ కుటుంబ నేపథ్యం ఉన్నందున ప్రియాంకకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. కానీ, ఇది ఆమెకు తొలి ఎన్నిక. మరోవైపు కొయ్‌కోడ్ కౌన్సిలర్‌గా వరుసగా రెండుసార్లు పనిచేశా. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశా. ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా ఉన్నందున.. ప్రియాంకపై పోటీ చేయడం భిన్నంగా ఏమీ అనిపించడం లేదు. ఆమె కంటే నాకే ఎక్కువ రాజకీయ అనుభవం ఉందని భావిస్తున్నా" అని నవ్యా హరిదాస్ పేర్కొన్నారు. కాంగ్రెస్ బాధ్యతారాహిత్యం వల్ల ఈ ఎన్నిక అనివార్యమైందని, సోదరి కోసం వయనాడ్‌ను రాహుల్ వదిలేశారని విమర్శించారు. కుటుంబ ఆధిపత్యానికి ఇదో ఉదాహరణ అని.. ఇదే అంశాన్ని ఓటర్ల ముందుకు తీసుకెళ్తానని అన్నారు.సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నుంచి..బీటెక్ పూర్తిచేసిన నవ్యా హరిదాస్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2009లో మెరైన్ ఇంజినీర్ శోబిన్ శ్యామ్‌ను వివాహం చేసుకున్న తర్వాత సింగపూర్ వెళ్లారు. అక్కడ నాలుగేళ్లపాటు ఐటీ కంపెనీలో పనిచేశారు. అనంతరం నెదర్లాండ్స్, అజెర్‌బైజాన్‌లలో పనిచేశారు. ఈ క్రమంలో 2015లో భారత్‌కు వచ్చిన ఆమె ఊహించని పరిస్థితుల్లో రాజకీయాల్లో అడుగుపెట్టారు.ఆర్ఎస్ఎస్ కుటుంబ నేపథ్యం ఉండటంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రావడం, అందులో విజయం సాధించి కొయ్‌కోడ్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. గత రెండు పర్యాయాలుగా కౌన్సిలర్‌గా కొనసాగుతున్న ఆమె, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. ప్రస్తుతం ఆమె భాజపా రాష్ట్ర మహిళా మోర్చా జనరల్ సెక్రటరీగా ఉన్నారు.ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్‌ల నుంచి పోటీ చేసి గెలిచిన రాహుల్ గాంధీ..వయనాడ్ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఉపఎన్నిక అనివార్యమైంది. భాజపా నుంచి నవ్యా హరిదాస్, కాంగ్రెస్ నుంచి ప్రియాంకా గాంధీ రంగంలో దిగగా.. ఎల్‌డీఎఫ్ తరఫున సీపీఐ నేత, మాజీ ఎమ్మెల్యే సత్యన్ మొకెరీ పోటీ చేస్తున్నారు. నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది.

## కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



శాసనసభ / హైదరాబాద్: విద్యుత్ ఛార్జీల అంశంపై ఈఆర్సీ వద్దకు కేటీఆర్ వెళ్ళడం ఒక పెద్ద జోక్ అని, ఆయన ఒక జోకర్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అయ్యారు.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం (అక్టోబర్22) మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్, బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డారు. 'పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా,అసెంబ్లీలో ఓడించినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటును పేదవాళ్ళకు మా ప్రభుత్వం ఇస్తోంది. కేంద్ర మంత్రులు సంజయ్,కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కి ఎంత నిధులు తెచ్చారు'అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.'రూ. 49కోట్ల అంచనాతో అఘాఖాన్ ట్రస్ట్ అసెంబ్లీని ఆధుని కీకరిస్తోంది. ఈ పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నిజాం తరహాలో ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నారు.పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ,కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్ కు వెళ్లాలంటే వెహికిల్‌లో సీఎం మంత్రులు వెళ్లాల్సి వస్తుంది. రెండూ ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుంది'అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## కేటీఆర్.. నువ్వో బేవకూఫ్



శాసనసభ / హైదరాబాద్: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి.. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. కేటీఆర్ ఒక బేవకూఫ్ అని అన్నారు. కేటీఆర్ సోషల్ మీడియా బ్యాచ్.. దండుపాళ్యం గ్యాంగ్‌లా మారిందంటూ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌ని హౌలా అని మాట్లాడుతుంటే తామెందుకు ఊరుకుంటామని ప్రశ్నించారు. సీఎం ఏది మాట్లాడినా వక్రీకరించే పనిలో కేటీఆర్, హరీశ్ ఉన్నారని విమర్శించారు. "సీఎంను తిట్టుడెందుకు? ఆయన తిడితే కేసులు పెట్టుడెందుకు? రేవంత్‌రెడ్డి కేటీఆర్ లెక్క అయ్యపేరు చెప్పుకొని సీఎం కాలేదు. ఆయనకు ఫుట్‌పాత్ నుంచి తెలుసు. నేను కూడా ఫుట్‌పాత్ నుంచి వచ్చినోడినే. కేటీఆర్‌కు ఇవన్నీ తెలియకుండా కేసీఆర్ నాజూకుగా పెంచిండు.నేను, సీఎం రేవంత్‌రెడ్డి నాటుకోడి తీరైతే.. కేటీఆర్ బాయిలర్ కోడి టైపు" అని జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. దామగుండంలో రేడార్ స్టేషన్ ఏర్పాటుకు సీఎం రేవంత్, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ శంకుస్థాపన చేయడంపై కేటీఆర్ చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు రాజకీయ జ్ఞానం ఉందో, లేదో కూడా అర్థం కావట్లేదన్నారు. దామగుండాన్నే నేవీ ఎందుకు ఎంచుకుందో కేటీఆర్‌కు తెలుసా? అని ప్రశ్నించారు. ఈస్టేషన్ నుంచి వెయ్యి కిలోమీటర్ల వర కు నేవీ సిగ్నల్స్ పంపిచే అవకాశం ఉంటుందన్నారు.చెట్లున్న విషయం అప్పుడు గుర్తులేదా? దామగుండంలో రేడార్ స్టేషన్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం భూమిని కేటాయించినప్పుడు అక్కడ 9 లక్షల చెట్లు ఉన్న విషయం కేటీఆర్‌కు గుర్తులేదా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. అన్ని లక్షల చెట్లు పోతాయని తెలిసి కూడా ఎందుకు జీవో ఇచ్చారని నిలదీశారు.

## సాక్షి సంచలన వ్యాఖ్యలు.. తోసిపుచ్చిన వినేశ్ ఫొగాట్



శాసనసభ / న్యూఢిల్లీ : మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడంటూ జాతీయ రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ పై భారత స్టార్ రెజ్లర్లు దిల్లీ వీధుల్లో చేసిన ఆందోళన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.అయితే నిరసన సమయంలో కలిసికట్టుగా పోరాడిన ఆ కుస్తీ యోధుల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. సాక్షి మాలిక్ వ్యాఖ్యలతో ఆ విషయం బయటపడింది. ఇక ఆమె చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ విభేదించారు.గత సంవత్సరం ఆసియా క్రీడల ట్రయల్స్ నుండి మినహాయింపు కోరుతూ వినేశ్, బజరంగ్ పునియాలు అభ్యర్థించడం తమ నిరసనను బలహీన పరిచిందని సాక్షి మాలిక్ అభిప్రాయపడ్డారు. దీనిపై వినేశ్ స్పందిస్తూ.."అది ఆమె వ్యక్తిగత అభిప్రాయం. ఆ మాటలను అంగీకరించను.నేను బలహీనంగా ఉంటే తప్పు.. పోరాటం బలహీనం కాదు.అది నా నమ్మకం.సాక్షి,వినేశ్,బజరంగ్ పునియా బతికున్నంత కాలం..ఆ పోరాటం బలహీనపడదు. గెలవాలని అనుకునేవారు ఎప్పటికీ బలహీనులు కాకూడదు. వారు పోరాటాన్నే ఎంచుకోవాలి.ఆ క్రమంలో ఎన్నో అడ్డంకులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకు మేం సిద్ధంగా ఉన్నాం" అని వినేశ్ అన్నారు.ఇటీవల 'విట్‌నెస్' పేరుతో సాక్షి మాలిక్ విడుదల చేసిన పుస్తకంలో పలు అంశాలపై స్పందించారు. వినేశ్, పునియా చుట్టూ ఉన్న మనుషులు వారి మనసులను దురాశ నింపడంతో తమ నిరసనకు పగుళ్లు రావడం మొదలైందని ఆమె అందులో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే.. హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వినేశ్, పునియా కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. జులానా నియోజవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసిన వినేశ్ విజయం సాధించారు.

## 'వన్ స్టేట్.. వన్ పోలీస్' అమలు చేయాలి

### 4వ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యుల ఆందోళన



శాసనసభ / వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 22: 'వన్ స్టేట్.. వన్‌కార్డ్' నినాదంతో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామంటున్న రాష్ట్ర ప్రభుత్వం..శాంతి భద్రతలు కాపాడే పోలీస్ వ్యవస్థలోనూ ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని, రిజర్వ్ పోలీసులకు ప్రత్యేక నిబంధనలు సరికాదని మామునూరు 4వ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వారు వరంగల్ ఆర్టీవో కార్యాలయం జంక్షన్ నుంచి ప్లకార్డులు పట్టుకొని రంగశాయిపేటకు ర్యాలీ గా వెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసు లు వారిని అడ్డుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే శాఖలో ఒకే విధానాన్ని అమలు చేయకుండా బెటాలియన్ సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీస సెలవులు సైతం మంజూరు చేయకుండా విధులకు హాజరుకావాలని ఆంక్షలు విధిస్తున్నారని, దీంతో కానిస్టేబుళ్లు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు.

## బీజేపీ తలపెట్టిన ధర్నాను

### విరమించుకోవాలని మంత్రి సీతక్క డిమాండ్




శాసనసభ / హైదరాబాద్ : సొంత నియోజకవర్గం గుండా మూసీ పారుతున్నా ఏనాడు కేంద్రం నుంచి నిధులు తీసుకురాలేదని మండిపడ్డారు. కానీ ఇప్పుడు మూసీ ప్రాంత ప్రజల తరుఫున ధర్నాకు పిలుపునివ్వడం విచిత్రంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రాంత ప్రజల పక్షాన ఈ నెల 25న ఇందిరా పార్క్ వద్ద బీజేపీ తలపెట్టిన ధర్నాను విరమించుకోవాలని మంత్రి సీతక్క మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. మూసీ పరివాహక ప్రాంతంలో ముగ్గురు బీజేపీ ఎంపీలు, ఒక కేంద్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నందున..కేంద్రంతో చర్చించి హైదరాబాద్ జీవన రేఖగా భావించే మూసి పునరుజ్జీవనం కోసం రూ. పది వేల కోట్ల ను మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.రెండేళ్ల క్రితం వరదల్లో మూసీ ప్రాంత ప్రజలు నష్టపోయినప్పుడు బండికి బండి ఇస్తామని, ప్రతి ఇంటికి నష్ట పరిహారం అందిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ఆ తర్వాత ఒక్కరిని కూడా ఆదుకోలేదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇప్పుడు మూసీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ బీజేపీ తన నైజాన్ని బయటపెట్టుకుంటుందని ఆరోపించారు. గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును సమర్ధిస్తున్న బీజేపీ...ఇక్కడ మూసీ అభివృద్ధి ప్రాజెక్టును ఎందుకు వ్యతిరేకిస్తుందని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు సక్సెస్ అయ్యి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిగే, ఇతర నగరాలను దాటిపోతుందో అనే భయం బీజేపీ నేతలను వేంటాడుతుందని చురకలు అంటించారు.గత పదేండ్లలో మూసీ కోసం ఒక్క పైసా కేటాయించలేదని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి పార్లమెంట్ లోనే ప్రకటించినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారు? అని నిలదీశారు. యూపీఏ హయాంలో మూసీ ప్రక్షాళన కోసం రూ. 335 కోట్లు మంజూరు అయితే, మోడి పాలనలో పైసా మంజూరు కాకపోయినా కిషన్ రెడ్డి ఎందుకు పెదవి విప్పలేదు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ మోడి ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లోని గంగా ప్రక్షాళన కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
బుధవారం 23 అక్టోబర్ - 2024

# అవార్డులపై జగపతిబాబు పోస్టు వైరల్



'ఎంత వెదవలా చేస్తే అన్ని అవార్డులు వస్తాయి' అని సరదాగా ప్రముఖ నటుడు జగపతిబాబు రాసుకొచ్చారు.అవార్డులపై ఆయన చేసిన పోస్టు సోషల్ మీడియాలో వైరలవుతోంది.కన్నడ సినిమా 'కాటేరా'లో ఆయన చేసిన విలన్ పాత్రకు IIFA అవార్డు లభించిన విషయం తెలిసిందే. దుబాయ్ వేదికగా జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న వీడియోను ఆయన ఇవాళ షేర్ చేశారు. పై విధంగా ఆయన చేసిన పోస్టు వైరల్ అవుతోంది.

## ఆ ప్రశ్న వేసి ఆనందం లేకుండా చేశారు.. కమిట్‌మెంట్ వ్యాఖ్యలపై స్పందించిన అనన్య నాగళ్ల



అనన్య నాగళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్'. అక్టోబర్ 25న విడుదల కానుంది.ఈ నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. తాజా గా జరిగిన విలేకరుల సమావేశం లో అనన్యకు చేదు అనుభవం ఎదురైన సంగతి తెలిసిందే. కమిట్‌మెంట్‌ను ఎదుర్కొన్నారా? అని ఓ జర్నలిస్ట్ ఆమెను ప్రశ్నించడం.. ఇండస్ట్రీలోనే కాదు,సామాజిక మాధ్యమాల వేదికగానూ తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఈ అంశంపై అనన్య మాట్లాడారు."ఇంత డైరెక్ట్‌గా వేదికపై ఉన్న నటిని సున్నితమైన అంశంపై ఎలా ప్రశ్నించారని ఇంటికి వెళ్లాక కూడా ఆలోచించాను. అప్పుడు నాకు ఒక్కటే అనిపించింది. 'సంస్కారం అనేది ఉంటే ఇలాంటి ప్రశ్నలు వేయరు కదా' అనుకున్నా. నటిగా గుర్తింపు తెచ్చుకోవాలనేది నా కల. 5 సంవత్సరాల నుంచి దీని కోసం నేను ఇంట్లో ఫైట్ చేస్తున్నా. 'ఇండస్ట్రీలోకి వెళ్లి కుటుంబం పరువు తీసేసింది'అని కొందరు ఆలోచిస్తుంటారు. కానీ, 'పొట్టేల్' చూసిన తర్వాత మా ఇంట్లో వాళ్లందరూ గర్వంగా ఫీలవుతారనుకున్నా. ఇక ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అనన్య మాట్లాడుతూ.. నటీనటులను గౌరవించాలని కోరారు. "పొట్టేల్‌లో నటించిన వారంతా గర్వపడతారు. మేమంతా కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చాం. గొప్ప సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించినందుకు నాకంటే ఎక్కువగా మా అమ్మ గర్వంగా ఫీలవుతారు.

# రామ్‌చరణ్ అరుదైన ఘనత..

## క్వీన్ ఎలిజెబెత్-2 తర్వాత..




స్టార్ హీరో రామ్‌చరణ్ అరుదైన ఘనత సాధించారు. సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకుగానూ సింగపూర్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో మైనపు విగ్రహం కొలువుదీరనుంది.అబుదాబిలో జరిగిన ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డ్స్ కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. చరణ్ మైనపు విగ్రహానికి సంబంధించిన కొలతలను మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం ప్రతినిధులు తీసుకున్నారు. 2025 వేసవి సమయానికి చరణ్ విగ్రహాన్ని సందర్శన కోసం అందుబాటులోకి తీసుకురానున్నారు. మేడమ్ టుస్సాడ్స్‌లో ఉన్న 'ఐఐఎఫ్ఏ జోన్'లో ఇప్పటికే షారుక్, అమితాబ్ బచ్చన్, కాజోల్, కరణ్ జోహార్‌ల మైనపు విగ్రహాలు ఉన్నాయి.ఈ సందర్భంగా రామ్‌చరణ్ సంతోషం వ్యక్తం చేశారు. "సింగపూర్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో కొలువుదీరిన సూపర్‌స్టార్స్ సరసన చేరడం నిజంగా నాకు దక్కిన గొప్ప గౌరవం. చిన్నప్పుడు లెజెండరీ నటుల విగ్రహాలు చూసి ఆశ్చర్యపోయేవాడిని. అలాంటిది వారి పక్కన నాకు ఇంతటి గౌరవం దక్కుతుందని కలలోనూ ఊహించలేదు. కష్టం, సినిమాపై నాకున్న ప్యాషన్ వల్లే ఈ గుర్తింపు సాధ్యమైంది. అపురూపమైన అవకాశాన్ని ఇచ్చిన మేడమ్ టుస్సాడ్స్ ప్రతినిధులకు ధన్యవాదాలు" అని అన్నారు.రామ్‌చరణ్ పెంపుడు శునకం రైమ్ కూడా మైనపు విగ్రహంలో భాగస్వామి కానుంది. క్వీన్ ఎలిజిబెత్-2 తర్వాత పెంపు జంతువుతో మైనపు విగ్రహంగా కనిపించనున్న వ్యక్తిగా రామ్‌చరణ్ అరుదైన ఘనత సాధించారు. 'రైమ్ నా జీవితంలో ఎంతో ముఖ్యమైనది. నా వ్యక్తిగత, వృత్తి జీవితాన్ని మిళితం చేస్తూ విగ్రహం రావడం ప్రత్యేకంగా ఉంది' అని చరణ్ అన్నారు. ఐఐఎఫ్ఏతో భాగస్వామ్యంతో ఇండియన్ సినిమా ఐకాన్స్‌ను మేడమ్ టుస్సాడ్స్‌కు తీసుకురావడం సంతోషంగా ఉందని మ్యూజియం ప్రతినిధులు తెలిపారు.

# సమంత షాకింగ్ కామెంట్స్!...

## నేను అలా ప్రవర్తించి ఉండాల్సింది

అందాల ముద్దుగుమ్మ సమంత బాలీవుడ్ మీడియా ఆర్మాక్స్ ప్రకటించిన సెప్టెంబరు నెల జాబితాలో దేశంలో నెంబర్ వన్ హీరోయిన్ గా నిలిచింది. సిటాడెల్ సూపర్ హిట్ వెబ్ సిరీస్ రీమేక్ హన్నీబన్నీకి సంబంధించిన ప్రమోషన్లలో పాల్గొంటూ వార్తల్లో నిలవడంతో దేశవ్యాప్తంగా ఆమె పేరు అందరి నోళ్లల్లో నానింది.దీంతో సహజంగానే అందరి హీరోయిన్లకన్నా టాప్ స్థానానికి చేరుకుంది.ప్రస్తుతం బాలీవుడ్ లో హన్నీబన్నీకి సంబంధించిన కార్యక్రమాలు, ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ అనేక విషయాలను విలేకరులతో పంచుకుంటోంది.ఈ సిరీస్ లో సమంత స్పై ఏజంట్ గా నటించింది. ఇందులో ఆమె చేసిన పోరాట దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఓ ఇంటర్వ్యూలో యాంకర్ సమంతను ఓ ప్రశ్న అడుగుతుంది. ఈ సిరీస్ లో మీరు స్పై ఏజంట్ గా నటించారుకదా.. నిజ జీవితంలో కూడా స్పైగా నటించారా? అని అడగ్గా దానికి సామ్ బదులిస్తూ నిజ జీవితంలో కూడా తాను అలాగే చేయాల్సిందని, అలా చేయకుండా చాలా తప్పు చేశానని, స్పైగా చేయకుండా ఉండటంవల్లే తన జీవితం ఇలా తయారైందని బదులిచ్చింది. సమంత చేసిన ఈ వ్యాఖ్యలు సమంత-నాగచైతన్య వివాహ బంధం గురించే అని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# అలా అడిగి ఉంటే నటించేవాడిని కాదేమో: 'రామాయణ'పై యశ్ ఆసక్తికర వ్యాఖ్యలు



భారతీయ సినీ అభిమానులను ఎంతోకాలంగా ఊరిస్తున్న ప్రాజెక్టు 'రామాయణ'భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకి కన్నడ ప్రముఖ నటుడు యశ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తుండడంతో అంచనాలు పెరిగాయి.ఆ మూవీలో రావణుడిగానూ ఆయన నటించనున్నారంటూ రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో యశ్ స్పందించారు. 'రామాయణ', ప్రస్తుతం నటిస్తున్న 'టాక్సిక్',భవిష్యత్తులో చేసే 'కేజీయఫ్ 3'సినిమాల గురించి ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. ఆ సంగతులు ఆయన మాటల్లోనే..

**ఆయన విజన్ నచ్చింది**

'డీనెగ్' సంస్థలో 'టాక్సిక్' వీఎఫ్‌ఎక్స్ పనులు జరుగుతున్న సమయంలో నేను లాస్ ఏంజెల్స్ వెళ్లా. అప్పుడే ఆ సంస్థ సీఈవో నమిత్ మల్హోత్రను కలిశా. ఆ చిత్రాన్ని ఏ స్థాయి వరకు తీసుకెళ్లొచ్చనే విషయంపై చర్చించుకున్నాం.అదే సమయంలో ఆయన 'రామాయణ' టాపిక్ తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తున్నా పలు కారణాల వల్ల సాధ్యపడట్లేదని చెప్పారు. భారతీయ చిత్రాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న ఆయన విజన్ నన్ను ఆకర్షించింది. దాంతో, మేం ఈ ప్రాజెక్టుకు సహ నిర్మాతలుగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాం.అప్పటికే రాముడిగా రణ్‌బీర్ కపూర్‌ను ఫైనల్ చేశారు. ఇందులో ఉత్తరాదితో పాటు దక్షిణాది నటులను తీసుకోవాలనుకున్నాం. సాయి పల్లవిని దర్శకుడు నితేశ్ తివారీనే ఎంపిక చేశారు. ఒకవేళ..నన్ను ఇందులోని వేరే పాత్ర ఏదైనా చేయమంటే నటించేవాడిని కాదేమో. ఓ నటుడిగా రావణుడి రోల్ ప్లే చేయడమే నాకు ఇష్టం.ఆ క్యారెక్టర్‌లో పలు షేడ్స్ ఉంటాయి" అని అన్నారు.

**ఆ కనెక్షన్ ఉండదు**

'కేజీయఫ్ 3' ఉంటుందని ప్రేక్షకులకు ప్రామిస్ చేశాం.అది తప్పక వస్తుంది.సరైన సమయంలో.. భారీ స్థాయిలో తెరకెక్కుతుంది. 'కేజీయఫ్ 1', 'కేజీయఫ్ 2'ను ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకున్నారు. ఎంతోమంది సినీ, క్రీడా ప్రముఖులకూ ఆ మూవీ నచ్చింది. అయితే, సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చినట్టుగా.. 'కేజీయఫ్', 'సలార్' సీక్వెల్స్‌కు ఎలాంటి సంబంధం ఉండదు. ప్రస్తుతం 'టాక్సిక్', 'రామాయణ'తో బిజీగా ఉన్నా. 'కేజీయఫ్ 3' ఎప్పుడు కుదిరితే అప్పుడు మొదలుపెడతాం" అని తెలిపారు.

**ఆమెకు మాస్ పల్స్ తెలుసు**

"టాక్సిక్' దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌కు మాస్ పల్స్ తెలుసు. గతంలో ఆమె ఎలాంటి సినిమాలు చేశారు.వాటి ఫలితమేంటి? అన్నది కాకుండా ప్రస్తుతం ఏం కథ చెప్పాలనుకుంటున్నారనేది మాత్రమే చూశా.ఆమెకు సినిమా అంటే ప్యాషన్. ఈ చిత్రంలో మహిళా పాత్రలు చాలా ఉన్నాయి.ఆ హీరోయిన్ల వివరాలు త్వరలోనే ప్రకటిస్తాం" అని అన్నారు.

# ఇందిర ఉండగా.. కృష్ణ.. విజయ నిర్మలని ఎందుకు పెళ్లి చేసుకున్నారు..?



సూపర్ స్టార్ కృష్ణ సతీమణి ఇందిరా దేవి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఇందిరా దేవి కృష్ణకు స్వయానా మేనమామ కుమార్తె. వీరి స్వగ్రామం ఖమ్మం జిల్లాలోని ముసళ్ల మడుగు.కుటుంబ సభ్యులు చెప్పడంతో కృష్ణ.. ఇందిరా దేవిని వివాహం చేసుకున్నాడు. ఆమె మీడియాకు చాలా దూరంగా ఉన్నారు. అనవసర విషయాలను ఆమె పట్టించుకుని హైలెట్ అయ్యే వారు కాదు. కృష్ణ..విజయ నిర్మలను ప్రేమించి పెళ్లి చేసుకున్నా సరే ఆమె ఎప్పుడూ ఎక్కడా హడావుడి చేయలేదు.అయితే కృష్ణతో విడాకులు తీసుకోకుండానే ఆమె పిల్లల బాధ్యతలు చూసుకోవడం జరిగింది. 1969 లో కృష్ణ - విజయనిర్మల ఒక గుడిలో పెళ్లి చేసుకోవడం అప్పట్లో సంచలనం. కృష్ణకి మంచి హిట్స్ వస్తున్నసమయంలో ఆయన జయప్రద, విజయ నిర్మలతో ఎక్కువగా సినిమాలు చేశారు.ఆ కారణంగానే విజయ నిర్మల - కృష్ణ మధ్య అనుబంధం ఏర్పడింది. ఇక కృష్ణ పలు సినిమాలకు విజయ నిర్మల డైరెక్షన్ చేయడం, ఔట్ డోర్‌లో కృష్ణని కాస్త ఎక్కువ పట్టించుకోవడంతో ఆమె మీద ప్రేమ పెంచుకున్న ఆయన వివాహం చేసుకున్నారు. ఇందిరాకి ఒక్క మాట కూడా చెప్పకుండా కృష్ణ ఈ వివాహం చేసుకున్నారు. ఆ సమయంలో ఇందిరకు మనసులో బాధ ఉన్నా బయట పెట్టలేదనే అంటారు. ఇందిర.. విజయనిర్మలను బాగా చూసుకునేవారని.. తన భర్తను ఎంతో ఆప్యాయతతో చూసుకోవడం ఇందిరకు కూడా నచ్చేదని అంటారు. కృష్ణకు విజయ నిర్మల వెన్నెముక అని తెలుసుకున్న ఇందిరా దేవి ఒప్పుకున్నారు గానీ.. విజయ నిర్మలతో పిల్లలను కనడానికి మాత్రం నో చెప్పారు. ఆ కండిషన్ తోనే పెళ్లి చేసుకున్నారని టాక్.



# బోర్డర్-గావస్కర్ ట్రోఫీ.. అవసరమైతే ఒక్కఫోన్‌కాల్ చేయండి.. వచ్చేస్తా: డేవిడ్ వార్నర్



ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ గావస్కర్ ట్రోఫీలో ఆడాలనే ఉత్సాహంతో ఉన్నాడు. తన సేవలు అవసరమని భావిస్తే ఈ సిరీస్‌లో ఆసీస్ తరఫున ఆడేందుకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నాడు. బోర్డర్-గావస్కర్‌లో ఆడటం కోసం అంతకంటే ముందు షెఫీల్డ్ షీల్డ్ (ఆస్ట్రేలియా దేశవాళీ టోర్నీ)లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరిలో పాకిస్థాన్‌తో టెస్టు మ్యాచ్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2023 వన్డే ప్రపంచ కప్, 2024 టీ20 ప్రపంచకప్‌తో ఆయా ఫార్మాట్లకు వీడ్కోలు పలికాడు."నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. ఒక్కఫోన్ కాల్ చేయండి చాలు. ఆటపట్ల నేనెప్పుడూ సీరియస్‌గా ఉంటాను. ఫిబ్రవరి తర్వాత ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఒక టెస్టు మ్యాచ్ ఆడారు. నేను కూడా దాదాపు అంతే సన్నద్ధంగా ఉన్నా. ఈ సిరీస్ (బోర్డర్-గావస్కర్ ట్రోఫీ)కి ఆస్ట్రేలియాకు నేను అవసరమైతే తదుపరి షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ ఆడతాను. ఆ టోర్నీలో ఆడితే చాలా సంతోషంగా ఉంటుంది. నేను సరైన కారణాల వల్ల ఆటకు వీడ్కోలు పలికాను. కానీ, అవసరమైతే జట్టు తరఫున ఎల్లప్పుడూ ముందుంటా. ఈ విషయంలో సిగ్గుపడను" అని వార్నర్ పేర్కొన్నాడు.

# కేఎల్ రాహుల్‌పై నమ్మకముంది..

## పంత్, గిల్ ఫిట్‌గా ఉన్నారు: భారత అసిస్టెంట్ కోచ్



భారత్, న్యూజిలాండ్ మధ్య అక్టోబరు 24 నుంచి పుణె వేదికగా రెండో టెస్టు ప్రారంభంకా నుంది. తొలి మ్యాచ్‌లో ఓటమిపాలైన టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌నుసమం చేయాలనే పట్టుదల తో ఉంది.మెడ కండరాలు పట్టే యడంతో తొలి టెస్టుకు దూరమైన శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌కు ఫిట్‌గా ఉన్నాడని భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్‌టెన్ డోస్‌చేట్ పేర్కొన్నాడు. అలాగే, బెంగళూరు టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తూ గాయపడ్డ రిషభ్ పంత్ కూడా ఫిట్‌గా ఉన్నాడని తెలిపాడు. మొదటి టెస్టుతో కివీస్ రెండో ఇన్నింగ్స్ జరుగుతున్నప్పుడు పంత్ వికెట్‌కీపింగ్ చేస్తూ గాయపడిన సంగతి తెలిసిందే."అందరూ బాగున్నారు. రిషభ్ పంత్ ఫిట్‌గా ఉన్నాడు. మోకాలు కదిలించడంలో కొంచెం అసౌకర్యానికి గురైన అతడు ప్రస్తుతం కోలుకున్నాడు. పుణె టెస్టులో అతడు వికెట్‌కీపింగ్ చేస్తాడు. తొలి టెస్టు అనంతరం శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. అతడు కొంత అసౌకర్యంగా కనిపిస్తున్నాడు. కానీ, మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. సర్ఫరాజ్ ఖాన్ గత మ్యాచ్‌లో అద్భుతంగా ఆడాడు. కేఎల్ రాహుల్ గురించి ఎలాంటి ఆందోళన లేదు. అతడు చక్కగా బ్యాటింగ్ చేస్తున్నాడు. మంచి మానసిక స్థితిలో ఉన్నాడు. ప్రధాన కోచ్ గంభీర్ రాహుల్‌కు మరిన్ని అవకాశాలు ఇవ్వాలనుకుంటున్నాడు. అతడిపై మాకు ఎంతో నమ్మకం ఉంది. కానీ, ఇరానీ ట్రోఫీ ఫైనల్‌లో సర్ఫరాజ్ ఖాన్ 222 నాటౌట్‌గా నిలవడంతో జట్టులో చాలా పోటీ వాతావరణం ఏర్పడింది. జట్టుకు ఉపయోగకరమైన నిర్ణయాన్ని తీసుకుంటాం. కానీ, ఆటగాళ్లందరికి మద్దతుగా ఉంటాం. పరిస్థితులను బట్టి మంచి తుది జట్టును ఎంచుకుంటాం" అని ర్యాన్‌టెన్ డోస్‌చేట్ పేర్కొన్నాడు.

# టీ20 ప్రపంచ కప్ ఫైనల్ ఆడదామనుకుంటే..

## రోహిత్ శర్మ వచ్చి: సంజు శాంసన్




టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి టీమ్ఇండియా ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. భారత జట్టు 11 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీ సాధించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు.అయితే, తొలిసారి ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కించుకున్న వికెట్‌కీపర్ సంజు శాంసన్ కు ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. రోడ్డు ప్రమాదం తర్వాత రిషభ్ పంత్ తిరిగి జాతీయ జట్టులోకి రావడంతో శాంసన్ బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది. అయితే, దక్షిణాఫ్రికాతో ఫైనల్‌కు ముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మ మ్యాచ్‌కు ఆడేందుకు సిద్ధంగా ఉండాలని శాంసన్‌కు చెప్పాడట. కానీ, టాస్‌కు కొద్ది నిమిషాల ముందు జట్టులో మార్పులు చేయకుండా బరిలోకి దిగుతున్నట్లు రోహిత్ తనతో చెప్పాడని శాంసన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు."నాకు టీ20 ప్రపంచకప్‌లో ఫైనల్ ఆడే అవకాశం వచ్చింది. ఆడేందుకు సిద్ధంగా ఉండమని చెప్పారు. నేను మ్యాచ్‌కు సిద్ధమయ్యా. అయితే, అదే జట్టుతో వెళ్దామని టాస్ పడటానికి ముందు నిర్ణయించుకున్నారు. నాకు ఈ విషయంలో బాధగా లేదు. వార్మప్ చేస్తున్న సమయంలో రోహిత్ శర్మ నన్ను పక్కకు తీసుకెళ్లాడు. ఆ నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలను వివరించి అర్థం చేసుకున్నావా? అని అడిగాడు. దానికి నేను 'ఫస్ట్ మ్యాచ్ గెలుద్దాం. ఆ తర్వాత మాట్లాడుకుందాం. మ్యాచ్‌పై దృష్టి పెట్టండి' అని రోహిత్‌తో చెప్పా. కాసేపటి తర్వాత కెప్టెన్ నా దగ్గరకు వచ్చి 'నువ్వు నన్ను మనసులో తిట్టుకుంటున్నావని నాకు తెలుసు. నువ్వు సంతోషంగా లేవని అనుకుంటున్నా' అని అన్నాడు. మా సంభాషణ పూర్తయిన తర్వాత ఒక ఆటగాడిగా నేను ఆడాలనుకుంటున్నానని చెప్పాను" అని శాంసన్ పేర్కొన్నాడు.అయితే, ఫైనల్ మ్యాచ్‌కు ముందు ప్లేయింగ్ ఎలెవన్‌లో తనతో కెప్టెన్ 10 నిమిషాలపాటు మాట్లాడటంతో ఒక్కసారిగా మైండ్‌సెట్ మారిపోయిందని శాంసన్ వివరించాడు. కానీ, రోహిత్ కెప్టెన్సీలో ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఆడే అవకాశం దక్కకపోవడంతో బాధపడినట్లు తెలిపాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో హైదరాబాద్‌లో జరిగిన టీ20లో శాంసన్ (111బీ 47 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సులు) చెలరేగిన సంగతి తెలిసిందే.




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| బుధవారం 23 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్ శశాంక

## - విధులు నిర్వహిస్తున్న అధికారులకు పలు సూచనలు, సలహాలు





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 :** ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లిలో గల సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రూప్-I మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తున్న కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కె. శశాంక సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు తగుసూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పరీక్ష కేంద్రంలోని తరగతి గదులలో అభ్యర్థులు పరీక్ష రాస్తున్న సరళిని పరిశీలించారు. పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అక్కడి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. డిజేబుల్ చాలెంజ్ అభ్యర్థులకు సహాయకులు పరీక్ష వ్రాస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పరీక్ష కేంద్రంలో ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స సెంటర్ ను సందర్శించి అక్కడ ఉన్న మందులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఇబ్రహింపట్నం తహశీల్దార్ సునీత, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ , పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబ సేవలో ఐఏఎస్ శిక్షణ అధికారులు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 :** సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకొని అధ్యయనం చేసేందుకు సివిల్ సర్వీసెస్ (ఐఏఎస్) శిక్షణ ఐదుగురు అధికారులు చింతపల్లి మండలానికి సోమవారం రావడం జరిగింది. ఈ సందర్భంగా రెండవ శిరిడిగా పేరొందిన సాయిబాబా మహత్యం తెలుసుకొని మంగళవారం నాడు ఆ సాయినాధుని సేవలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం అధికారులను ఆలయ పాలక వర్గం శాలువాలతో సన్మానించి సాయినాధుని జ్ఞాపికలు అందించారు. సాయినాధుని దర్శించుకున్నంతనే అనిర్వచనీయమైన ఆనందం కలుగుతుందని, సకల సౌకర్యాల తో ఈ దేవాలయం అలరారుతోందని వారు ఆనందం వ్యక్తం చేశారు. సాయినాధుని దర్శించుకున్న వారిలో అధికారులు సుమన్ నాలా (ఐపీఎస్) డి. కుడియ రాసు (ఐపీఎస్), దిగ్విజయ సింగ్(ఐడిఈఎస్), నివేదన (ఐఎఫ్ఓఎస్), పూర్ణిమ సుధన్ (ఐఇఎస్), మండల అభివృద్ధి సిబ్బంది సోమరాజు సాయి తదితరులు వెంట ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల

# సంఘం కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం






**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 :** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం చిక్కడపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని ఫోటోగ్రఫీ లో మరింత రాణించాలని, చిత్రాలు కాలాను గుణంగా మదిలో నిలిచిపోతాయ న్నారు. అనంతరం కమిటీ సభ్యులు మంత్రి సమక్షంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు ఫోటోగ్రాఫర్లు, వీడియో సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎస్. కె హుస్సేన్, కార్యదర్శి రవి, ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్ల వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వివిధ జిల్లాల మండలాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి

# ఇంట్లో ఏసీబీ సోదాలు..

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** రంగారెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి ఇంట్లో ఏసీబీ మెరుపు దాడులు చేసింది. ఆదానికి మించిన ఆస్తుల కేసులో భూపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు నిర్వహించారు. భూపాల్ రెడ్డికి సంబంధించిన ఐదు చోట్ల ఏసీబీ సోదాలు జరిపింది. ఈ క్రమంలో.. 40 కోట్ల రూపాయల వరకు అక్రమాసులను గుర్తించింది ఏసీబీ.. బినామీ పేర్లతో ఆస్తులను కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గతంలోనూ భూపాల్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఓ ల్యాండ్ వ్యవహారంలో అధికారులకు దొరికిపోయాడు. పెద్ద ఎత్తున నగదు, ఆస్తి పత్రాలను అధికారులు అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు.



శాసనసభ
బుధవారం 23 అక్టోబర్ - 2024

## ముంత రాములు మృతి బాధాకరం : రవీంద్ర కుమార్



**దేవరకొండ అక్టోబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** డిండి మండలం కామేపల్లి గ్రామానికి ముంత రాములు చెందిన మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం డిండి మండలం కామేపల్లి గ్రామంలో రాములు మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... రాములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాములు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట గొడుగు వెంకటయ్య, గెలవయ్య, బొడ్డుపల్లి కృష్ణ,సైదులు, బాలయ్య,కృష్ణయ్య,శివ,తదితరులు ఉన్నారు.

## అవమానాలు చాలు.. ఇకనైనా బతకనివ్వండి



**జగిత్యాల / శాసనసభ న్యూస్ అక్టోబర్ 22 :** 'అవమానాలు చాలు.. ఇకనైనా బతకనివ్వండి. ఈ రోజు మమ్మల్ని కాంగ్రెస్ పార్టీ చంపేసింది. ఎన్జీవో పెట్టుకోనైనా ప్రజలకు సేవ చేస్తా..'అంటూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.ఆయన ఒకానొక దశలో కాంగ్రెస్ పార్టీ చంపిందని వ్యాఖ్యానించారు. నాలుగు దశాబ్దాలపాటు పార్టీకి సేవ చేస్తే మంచి బహుమతి ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశాడు. గంగారెడ్డి హత్యతో ఆందోళనకు దిగిన జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జగిత్యాలకు రాగా 'నీకో దండం.. నీ పార్టీకో దండం.. ఇకనైనా బతకనివ్వండి..'అంటూ దండం పెడుతూ వ్యాఖ్యానించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ జీవన్‌రెడ్డికి ఫోన్ చేసి హత్యకు దారి తీసిన పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రయత్నించగా మధ్యలోనే ఫోన్ కట్ చేశారు.పార్టీకి ఎంతో సేవ చేశా 'ఒకప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న. అయినా బీఆర్ఎస్ వైఫల్యాలు, ఉద్యోగుల సమస్యలు, మహిళల సమస్యలు, రైతుల సమస్యలు ఇలా అన్నీ లేవనెత్తి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశా. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో నా స్థానం ఎక్కడో ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నో అవమానాలు తట్టుకుంటున్నాం. ఇక ఓపిక లేదు.బీఆర్ఎస్ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని, తట్టుకొని నిలబడితే.. ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇబ్బందికరంగా మారింది. పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడంతో ఈరోజు జగిత్యాలలో ఎలాంటి పరిస్థితులున్నాయో ఈ ఘటన ద్వారా తెలుస్తుంది. మానసిక అవమానాలకు గురయ్యాం. అది చాలదన్నట్టు భౌతికదాడులకు తెగబడుతున్నారు' అంటూ జీవన్‌రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వమా? బీఆర్ఎస్ ప్రభుత్వమా? ఇప్పుడు తాము కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నామో.. లేక బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నామో అర్థం కావడం లేదని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీలకు నైతిక విలువ లు ఉండాలని సూచించారు. గతంలో కేసీఆర్ ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని చూ సి ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారని, ఆయన పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు.మా స్థానం ప్రశ్నార్థకం కాంగ్రెస్ పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నామని, భౌతిక దాడులు చేస్తున్నారని, నాటి టీఆర్ఎస్.. ఈనాటి కాంగ్రెస్ ముసుగులో ఉందని జీవన్‌రెడ్డి అన్నారు. మానసిక వేదనకు గురవుతున్నామని, కార్యకర్తలు కూడా నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ చేసిందే తాము చేస్తామంటే మన నాయకుడు కేసీఆర్ కాదని, రాహుల్‌గాంధీ అని స్పష్టం చేశారు.పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడంతో బీఆర్ఎస్ గత ఎన్నికల్లో మూడో స్థానంలోకి వెళ్లిందని గుర్తు చేశారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### - కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్





**దేవరకొండ, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 :** దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దేవరకొండ, డిండి, కొండమల్లె పల్లి, నెరేడుగొమ్ము మండలాలలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన 116 మందికి ఒక్కొక్కరికి 100116 రూపాయల చొప్పున కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు నాయకులు,అధికారులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 224 మందికి గాను 52 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగింది.నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయార్థ హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహ్మా రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లు,ఎంపీపీ జాని యాదవ్,ముత్యాల సర్వయ్య,మండల పార్టీ అధ్యక్షులు యునూస్, శ్రీధర్ రెడ్డి, బద్య నాయక్, వేమన్ పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శిరంధాస్ కృష్ణయ్య,కోరేట్ల మాజి సర్పంచ్ మల్లారెడ్డి,మాజి ఎంపీటీసీ జీవన్ రెడ్డి, మహాలక్ష్మయ్య , మంజుల మోతిలాల్ నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,సాయి రాథోడ్, బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్, వైఎస్ కరుణాకర్, కో ఆప్షన్ సభ్యులు సాదిక్, పున్నబొయిన సైదులు, నాయకులు భరత్, ఆర్ డిఓ శ్రీరాములు,తహసీల్దార్లు శ్రీనివాస్,సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.
- రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించ వద్దని సూచన
- ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, శాసనసభ న్యూస్ అక్టోబర్ 22 :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చిన్న అడిశర్లపల్లి గ్రామంలో మంగళవారం రైతుసేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నాడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులు ధాన్యం అమ్మడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు. గతంలో కంటే ప్రస్తుతం మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తామని తెలిపారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఏ గ్రేడ్ ధర 2320, బి గ్రేడ్ ధర 2300 అన్నారు. మిల్లర్లు కూడా రైతులను గౌరవించి వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.బిఆర్ఎస్ నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని దిక్కుతోచని స్థితిలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని తెలిపారు.వారితోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,డీఎస్ఓ వెంకటేశ్వర్లు,సుమానంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి,ఎంపిడిఓ బాలరాజు రెడ్డి,మండల వ్యవసాయ అధికారి జానకి రాములు,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,టిపిసిసి నల్గొండ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మార్కెట్ కమిటీ సెక్రటరీ కిరణ్,డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,సిఈఓ పల్లా తిరుపతి రెడ్డి, ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,కొర్ర రాంసింగ్, నీలం శ్రీనివాస్ యాదవ్, కోట్ల జగదీష్ పటేల్, మంగ్యా నాయక్, వివిధ శాఖల మండల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపట్లలో సిపిఎం శాఖా మహాసభలు విజయవంతం

- శాఖ కార్యదర్శిగా సిహెచ్ సత్యం, కుంటిరి గిరి ఏకగ్రీవం
- మాజీ ఐటి శాఖ మంత్రి కమ్యూనిస్టులపై ఆరోపణలు మానుకోవాలి
- కమ్యూనిస్టులకు క్షమాపణ వెంటనే చెప్పాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్



**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 22) :.** తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కమ్యూనిస్టులు ఏం చేస్తున్నారని మాట్లాడడం సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ తప్పు పట్టారు. మంగళవారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో కీర్తిశేషులు బండి కంటి శేఖర్, కందుకూరి యాదయ్య ప్రాంగణంలో సిపిఎం శాఖామసభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ దసరా సమ్మేళనం అనే కార్యక్రమం పేరుతో ప్రమిద గార్డెన్లో కేటీఆర్ కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాటాలు ఎందుకు చేయట్లేదని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసింది కేసీఆర్ కాదా అని నేతలు ప్రశ్నించారు. ప్రజల కోసం, పనిచేసే పార్టీ ఏదైనా ఉంది అంటే అది సిపిఎం అని మహాసభలో మాట్లాడారు. ఇప్పటికైనా కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలో కూర్చోపెట్టిన ప్రజల కోసం పనిచేయాలని సవాల్ విసిరారు.సిపిఎం శాఖ కార్యదర్శిలుగా సిహెచ్ సత్యం, కె గిరి గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. పార్టీ నాయకులతో పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ కైవాసం చేసుకుంటామని మహాసభలు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా, మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, ఎం రమేష్, గిరి ప్రభాకర్, అచ్చన్న నరసింహా, మస్కు గణేష్, కందుకూరి కుమార్, కొంద్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ (దళారులు) వ్యాపారులు రైతులను నిలువునా ముంచుతున్నారు



**చండూర్ అక్టోబర్ 22 (శాసనసభ న్యూస్)) :** దళారుల దగా.. పత్తి రైతును దోచుకుంటున్న వ్యాపారులు చండూరు మండల కేంద్రంలో ప్రైవేట్ (దళారులు) వ్యాపారులు రైతులను నిలువునా ముంచుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట విక్రయించడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పత్తి, ధాన్యం తదితరులు పంటలకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం గతంలో మద్దతు ధర ప్రకటించంది. కానీ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అంతంత మాత్రమే ఉండటంతో చేసేదేమీ లేక రైతులు పత్తి మిల్లుల యాజమానుల, దళారులను ఆశ్రయిస్తూ వారు అడిగిన ధరకు అమ్ముకొని నష్టపోతున్నారు. పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతుండటం పత్తి నిల్వ చేయడానికి స్థలం లేకపోవడం పత్తి ఏరిన కూలీలకు వెంటనే కూలి డబ్బులు ఇవ్వాల్సి ఉండటంతో రైతన్న ఏమి చేయలేని పరిస్థితిలో తక్కువ ధర అయినా సరే పత్తి అమ్ముకుంటున్నారు.చండూరు మండలంలో కొన్ని వందల ఎకరాల్లో పత్తి సాగు చేయడంతో లక్షల దిగుబడి వస్తుందని అంచన ఉన్నా.. వర్షాలు సకాలంలో కురవక పత్తి చేలు దెబ్బతిన్నాయి. గతంలో ఎకరానికి 10 నుంచి 15 క్వింటాళ్ల పత్తికి దిగుబడి వచ్చింది. ఈ సారి ఐదు క్వింటాలు కూడా వచ్చేలా పరిస్థితి లేదు. 8 శాతం తేమ ఉన్న నాణ్యమైన పత్తికి ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ. 6500 నుంచి రూ.7521 ఆ పైన తేమ పెరిగితే ఒక శాతానికి చొప్పున ధర తగ్గిస్తారు. గరిష్టంగా 12 శాతం తేమ ఉంటే రూ.6,220.16 పైసలు చెల్లిస్తారు. తేమ శాతం 12 కు మించి ఉంటే కొన్నరు.

## నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే వ్యాపార లైసెన్సులు సీజ్ చేస్తాం





- మండలంలోని పలు విత్తన, ఎరువుల షాపులు తనిఖీ
- జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 :** చింతపల్లి మండలంలో మంగళవారం నాడు పలు విత్తన, ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి పాల్వయి శ్రవణ్ కుమార్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు , ఎరువుల బస్తాల లాట్ నెంబర్లు, సోర్స్ సర్టిఫికెట్లు, బిల్లులు తనిఖీ చేశారు. ఈపాస్ మిషన్లో డీలర్లు తప్పకుండా ఎరువుల విక్రయాన్ని నమోదు చెయాలని తెలిపారు. నాణ్యతలేని ఎరువులు,విత్తనాలు, పురుగుమందులు అమ్మిన డీలర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు అదీకృత లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే పురుగుమందులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ప్రభుత్వ ఆమోదం పొందిన షాపుల్లోనే పురుగుమందులు, ఎరువులను అమ్మాలని సూచించారు. ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను ప్రదర్శించాలని తెలిపారు.రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వారి వెంట చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పోలిశెట్టి శ్రావణ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవరోజు జర్పుల తండాలో అంగన్వాడి సెంటర్ ను పరిశీలించిన శిక్షణ అధికారులు





**చింతపల్లి, శాసనసభ న్యూస్ అక్టోబర్ 22 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకొని అధ్యయనం చేసేందుకు సివిల్ సర్వీసెస్ ( ఐఎఎస్) శిక్షణ అధికారుల బృందం రెండవ రోజు జర్పులతండాలో పర్యటించారు. నాలుగు రోజులపాటు ఐదుగురు సభ్యుల బృందం గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గ్రామానికి సంబంధించిన సంక్షేమ సమాచారం సేకరిస్తున్నారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా జరుపుల తండా అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. గ్రోత్ మానిటరింగ్, ఆరోగ్య లక్ష్మి పథకం, ప్రీ స్కూల్ కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలను, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. శిక్షణ ఐఏఎస్ అధికారులు సుమన్ నాలా( ఐపీఎస్), డి. కుడియరాసు (ఐపీఎస్), దిగ్విజయ సింగ్ (ఐడి ఈఎస్), నివేదన(ఐఎఫ్ ఓఎస్), పూర్ణిమ సుధన్ (ఐఈఎస్). అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి పంచాయతీ కార్యదర్శి కవిత, అంగన్వాడి టీచర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమునిగల్ గ్రామం లో మహిళా రైతు దినోత్సవం





**దేవరకొండ అక్టోబర్ 22 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ గారి ఆధ్వర్యంలో నేరేడుగొమ్ము. మండలం పెదమునిగల్ గ్రామంలో గ్రామీణ మహిళా రైతుల దినోత్సవం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామ్యా డైరెక్టర్ సుమలత మాట్లాడుతూ వ్యవసాయంలో 75%మహిళాలు పని చేస్తారు మనం పంటలను రసాయన ఎరువులతో పంటలను పండింస్తున్నాము. రసాయన ఎరువులను వాడడం వల్ల భూమిలో భూసారం తగ్గిపోతుంది రసాయన ఎరువులను వాడడం వల్ల పంటల దిగుబడి తగ్గుతుంది, పంటల కు ఖర్చు పెరుగుతుంది.పంటల ఖర్చు పెరగడం వల్ల రైతులకు అప్పులు ఎక్కువ అయి ఆ అప్పుల బాధలు తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతు ఆత్మ హత్యలు పెరుగుతున్నాయి.మనం అనేకమైన రోగాలకు గురించి అవుతున్నాం కనుక రసాయన ఎరువులను వాడడం తగ్గించి. సేంద్రియ పద్దతి లో వ్యవసాయం చేయాలి.సేంద్రియ ఎరువులను వాడడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుంది మరియు పంటల ఖర్చు తగ్గుతుంది. సేంద్రియ ఎరువులను వాడడం వల్ల మన ఆరోగ్యం మంచిగా వుంటుంది. భూమిలో భూసారం పెరుగు తుంది. మనం సేంద్రియ పద్ధతిన వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ్య సిబ్బంది ఆంజనేయులు. రాము. పావని. చంద్రకళ. భవాని. రమణమ్మ. లక్ష్మి.మహిళా రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు

## అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

**- బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తాళ్ళ అఖిలేష్ గౌడ్**



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు తాళ్ళ అఖిలేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరుఅదుపులో పెట్టుకోవాలని, చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీఅని పిచ్చికూతలు కూస్తున్నారని, మరొక సారి బీఆర్ఎస్ పార్టీని గాని నాయకులనిగాని అనుచిత వాఖ్యలు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. ఎలక్షన్ ముందు మీరు ఇచ్చిన హామీలు ముందుగా అమలు చేయండి, కేవలం ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరే ఇతర పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కాలం నెట్టుకోస్తున్నారని ఆరోపించారు. ఇంకొకసారి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధిప్రదాత ప్రజా నాయకుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిపై పిచ్చికుతలు కూస్తే నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరిమి తరిమి కొడతారు తగిన బుద్ధి చెపుతారు ఖబర్దార్ అని అఖిలేష్ గౌడ్ మండిపడ్డారు. మేము దసరా సమ్మేళనం పెట్టుకుంటే పనికిమాలిన కార్యక్రమం అని రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ కార్యకర్తలకు క్షమాపణ చెప్పాలని, లేని యెడల రానున్న రోజులో తగిన గుణపాఠం చెపుతామని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు తాళ్ళ అఖిలేష్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు.

# ఈ నెల 29న చలో తుక్కుగూడ

**మాదిగలకు అన్యాయం జరిగితే ఊరుకోం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రిజర్వేషన్ అమలు చేయాలి**

**ఎమ్మార్పీఎస్ యాచారం మండలం ఇంచార్జ్ మూలిమహేష్ డిమాండ్**



**యాచారం శాసనసభ న్యూస్ (అక్టోబర్ 22) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి మాదిగల రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో తీర్మానం చేసి సుప్రీంకోర్టుకు బిల్లు పంపాలని యాచారం ఎమ్మార్పీఎస్పీ ఇన్చార్జి మూలిమహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 29న చలో తుక్కుగూడ బహిరంగ సభకు వేలాది మంది మాదిగలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మాదిగలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాదిగలకు రిజర్వేషన్ల మీద న్యాయం చేయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ పై మాదిగలకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. అందుకని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తుక్కుగూడ బహిరంగ సభలో తేల్చుకుందామని మాదిగ సోదరులందరికీ పెద్ద ఎత్తున సభలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# మానవత్వం చాటుకున్న ఇన్స్పెక్టర్ మధు



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 :** విధి నిర్వహణలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మధు గ్రూప్-1పరీక్ష బందోబస్తులో ఉండగా ఇటీవల డెలివరీ అయిన యువతి గ్రూప్-1 పరీక్ష రాసి ఇంటికి వెళ్లే సమయంలో భారీవర్షం రావడంతో ఇబ్బందులు పడుతున్న యువతని చూసి చెలించిన సి ఐ మధు, గవర్నమెంట్ పోలీస్ వాహనంలో ఆమెను ఇబ్రహీంపట్నం శేరిగూడ గ్రామం వరకు తీసుకొని వెళ్ళి తన ఇంటి వద్ద సురక్షితంగా వదలడం జరిగింది. మానవత్వం చూపించిన మంచాల ఇన్స్పెక్టర్ మధుకు యువతీ కుటుంబ సభ్యులు, పలువురు అభినందనలు తెలియజేయడం జరిగినది.

# మానవ అక్రమ రవాణా పై అప్రమత్తంగా ఉండాలి

- సిడిపిఓ తులసి, ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్
- మానవ అక్రమ రవాణా అనేది నేరపూరితమైన చర్య
- అమ్మాయిల జీవితాలను ఆడుకోవద్దు
- అంగన్వాడి ఉపాధ్యాయులు సమాజం పట్ల అమ్మాయిలకు అవగాహన కల్పించాలి
- ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మహిళా శిశు సంక్షేమ శాఖ ఇబ్రహీంపట్నం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం






**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 22) :** మనుషుల అక్రమ రవాణా నిర్మూలన ప్రజలందరూ భాగస్వామి అయినప్పుడే సమూలంగా నివారించవచ్చని ఇబ్రహీంపట్నం ఇంచార్జ్ సిడిపిఓ తులసి అన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో ప్రజల స్వచ్ఛంద సంస్థ ద్వారా రెండు రోజులు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఆమె మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తున్న ఎంతోమంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్నారని ఇది నేరపూరితమైన చర్యగా భావించాలని అన్నారు. పేద మధ్యతరగతి అమ్మాయిలు మహిళలు ఎక్కువగా వినాశనానికి గురవుతున్నారని అన్నారు. సమాజంలో ప్రజలతో సన్నిహితంగా ఉ ండే అంగన్వాడీ టీచర్లు వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను గమనించి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా పాఠశాలల్లో, మహిళా సంఘాల వారికి, పిల్లలకు పోను ఉ పయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేశారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సుమారు 28 సంవత్సరాల నుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తూ 28,600 మంది అమ్మాయిలను కాపాడు పునరావాసం కనిపించడం జరిగిందన్నారు. ఈ సంస్థ ద్వారా వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సునీత కృష్ణ ఐసిడిఎస్ డిఆర్డిఏ పోలీస్ జడ్జికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంటల్ సహకారంతో పనిచేయడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఈ ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాలలో అవగాహన కల్పించేలా శిక్షణ ఇస్తూ ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించాలో ఈ శిక్షణలో నేర్చుకోవడం జరిగింది. అక్రమ రవాణా ఎలా జరుగుతుంది. ఎవరు దీనికి గురవుతున్నారు. లైంగిక వ్యాపారం లోకి వెళ్లిన అమ్మాయిలు పరిస్థితులు ఎలా ఉంటాయి. సైబర్ ట్రాఫికింగ్ వివరిస్తూ సమాజ జాగ్రత్త సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల అసిస్టెంట్ కోఆర్డినేటర్ మితాలి రాజు, ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు నుండి అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఈవోలపై కొరడా 160 మంది అధికారుల సస్పెన్షన్



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా 160 మంది వ్యవసాయ విస్తరణాధికారులు(ఏఈవోల)పై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది.వారిపై సస్పెన్షన్ వేటు వేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ బి. గోపి ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 21 తేదీన ఏఈవోలకు వ్యక్తిగతంగా జారీచేసిన సస్పెన్షన్ ఉత్తర్వులు మంగళవారం వారికి చేరాయి. జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో పాటు కలెక్టర్లకు కూడా ఉ త్తర్వులు పంపించారు. రైతుబీమా పోర్టల్లో మరణాల నమోదులో ఆలస్యానికిగాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రైతు బీమా మార్గదర్శకాల ప్రకారం.. రైతులు ఏ కారణంతో చనిపోయినా, వెంటనే వారి వివరాలు సేకరించి, పోర్టల్లో నమోదుచేసి నష్టపరిహారం కోసం ఎల్ఐసీకి పంపించాల్సి ఉండగా, ఏఈవోలు విఽధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారని ఉ త్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్కు గురైన ఏఈవోలు అనుమతి లేనిదే తాము పనిచేసే ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లకూడదని, స్థానికంగా ఉండాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొనటం గమనార్హం.కాగా.. ఈ చర్యను నిరసిస్తూ రాష్ట్రం నలుమూలల నుంచి పలువురు ఏఈవోలు హైదరాబాద్లోని వ్యవసాయ కమిషనరేట్కు చేరుకుని ధర్నా చేపట్టారు. ఉన్నతాధికారులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ ఉ న్నతాధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సస్పెన్షన్ ఉ త్తర్వులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ జిల్లాల్లోని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికల వద్ద కూడా ఏఈవోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఎలాంటి సంజాయిషీ తీసుకోకుండానే 160 మందిపై ఏకపక్షంగా వేటు వేయడమేంటని ఏఈవోల సంఘం అడ్హక్ కమిటీ ఛైర్మన్ బి. రాజ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ క్రాప్ సర్వే విషయంలో ఉన్నతాధికారులతో విభేదించినందుకే, ఏఈవోలను సస్పెండ్ చేసి కక్షసాధిస్తున్నారని ఆరోపించారు. ఏఈవోలపై సస్పెన్షన్ను వెనక్కి తీసుకోకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాజ్కుమార్ హెచ్చరించారు.పంటల నమోదు ఏఈవోల ప్రాథమిక బాధ్యత రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి పంటల నమోదు కార్యక్రమం వ్యవసాయ విస్తరణాధికారుల ప్రాథమిక బాధ్యత అని.. కానీ, కొంతమంది ఏఈవోలు పంట పొలాలను సందర్శించకుండానే నమోదు చేసే ఉద్దేశంతో డిజిటల్ క్రాప్ సర్వేను అడ్డుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం ఏఈవోలు కమిషనరేట్ ఎదుట ధర్నాకు దిగిన నేపథ్యంలో.. ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మెరుగైన పద్ధతిలో సర్వే నిర్వహించడానికిగాను ఏఈవోలకు ఒక నెల క్రితమే సర్క్యులర్ పంపినట్లు తెలిపారు. ప్రతి గుంటలో సాగైన పంటల వివరాలు ఖచ్చితంగా తెలుసుకోవటం, పంటలకు కావాల్సిన ఉత్పాదకాలను ఖచ్చితంగా అంచనా వేయటం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, కొనుగోలు నిర్ణయాలు తీసుకోవటం, పంట బీమా అమలు వంటివాటికి, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు పొందటానికి, రైతుబీమా రైతుభరోసా పొందడానికి.. కార్యాలయంలో కూర్చొని చేసే కార్యక్రమం కాదని, ఈ ప్రక్రియను సక్రమంగా నిర్వహించకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధిని రైతులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన వివరించారు.